## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లను అ త్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదే శించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన సమీక్షా సమావేశం లో ఆయన పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.





ఆదివారం 5 ఏప్రిల్ 2026 పేజీలు : 8


# ఖానాపూర్ లో మున్సిపల్ ఎన్నికల ఉత్కంఠ ఉద్రిక్తతలో వాయిదా

ఎమ్మెల్యే దౌర్జన్యంతో అధికారులను బెదిరించి ప్రజాస్వామ్యాన్నిమంట కలిపారుంటున్న

బి ఆర్ఎస్ బిజెపి నాయకులు జాన్సన్ నాయక్ హరీష్ రాథోడ్ ల ఆరోపణ

కలెక్టర్ చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్



గతంలో వాయిదా పడ్డ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో శనివారం అత్యంత ఉత్కంఠ ఉద్రిక్తల మధ్య ఎన్నికలు మున్సిపల్ కార్యాల యంలో నిర్వహించారు అయితే గతంలో రెండుసార్లు వాయిదా సందర్భంలో బి ఆర్ ఎస్ బిజెపిలకు చెందిన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయలేదు శనివారం జరిగిన సమావేశంలో బిజెపి టీఆర్ఎస్ కౌన్సిలర్లు 8 మంది ని ఎన్నికల అధికారులు ఉట్నూర్ ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మట్  ఆర్డీవో రత్న కళ్యాణి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ప్రమాణ స్వీకారం అనంతరం 12:30 గంటలకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు




# కరుడుగట్టిన కార్యకర్తల వల్ల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 100 సీట్లు మావే

తెలంగాణలో ఇక బిఆర్ఎస్, బిజెపి కతం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ఘనస్వాగతం పలికిన జిల్లా నేతలు


# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో వైస్

జిల్లా నాయకత్వంలో బిసి నాయకునికి సముచితమైన స్థానం.

గ్రామస్థాయి నుండి యువకులను నాయకులను బలపరిచేందుకే అధిష్టానం నిర్ణయం.

మారుమూల మండలానికి సముచితమైన స్థానం.

ప్రెసిడెంట్‌గా భగునురే మాధవ్ రావ్ పటేల్ నియామకం .



## 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం.

**వనపర్తి :** గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యర్థం.ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం. మాజీ మంత్రి. మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో నిరంజన్ రెడ్డి రావుల.చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

మరోసారీ నిరంజన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు. రావుల. చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు,420హామిల గూర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 9తారీఖు హరీష్ రావు గారి పర్యటనను విజయవంతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కె.సి.ఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం. గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## మహిళలు వృత్తి శిక్షణల ద్వారా ఆర్థిక స్వేచ్ఛ సాధించాలి

వారికి ప్రభుత్వమ ఎప్పుడు అండగా ఉంటుంది.

మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్.ఎం శ్రీనివాసరెడ్డి.

మహబూబ్నగర్ మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్.

**వనపర్తి :** శనివారంమహబూబ్‌నగర్ పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా స్కూల్ యూనిఫాం టైలరింగ్ మరియు కటింగ్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు 4 రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ విశేష కార్యక్రమానికి గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ గారు, మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వేచ్ఛను సాధించాలని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## ప్రజల గడపకు పోలీసు సేవలు

**-ఆన్లైన్ ఎఫ్ఐఆర్ తో మరింత చేరువలోకి న్యాయం**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి,**

**వనపర్తి :** ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్లైన్ ఎఫ్ఐఆర్ ' విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ ,సునీత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వనపర్తి జిల్లా పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్లైన్ ఎఫ్ఐఆర్ (జీరో-రాతిబివ ఈఎఫ్ / ఆనీరీతిబబివజూ ఈఎఫ్)" విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం,

## 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఫుడ్ పైజాన్ తో ఇబ్బంది పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్లూరు విద్యార్థులను పరామర్శించిన సిర్పూర్ (టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు



**ఏప్రిల్ 4, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లలగౌడ్ తోటలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పరిశీలిం చారు. అనంతరం పెంచికలపేట మండలం ఎల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పైజాన్ తో ఇబ్బంది పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థు లను పరామర్శించార ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల నాణ్యతతో పాటు ఆసుపత్రి భవిష్యత్తు అవసరాల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సైట్ ఇంజనీర్ కు సూచించారు. ఆస్పత్రి సిబ్బంది డాక్టర్లు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తమ కృషి వల్ల ఏరియా ఆసుపత్రికి కొత్త ఎక్స్టెంట్ మిషన్ మంజూరు అయిందని అన్నారు. అదేవిధంగా అదనపు సదుపాయాల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.అవినాష్, డా.విజయ్, డా.మహేష్, డా.అరుణ్, డయాలసిస్ టెక్నీషియన్ శివ, ఆయుష్మాన్ భారత్ ఇంచార్జి సందీప్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాధాపూర్‌లో చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**రెండు నెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశం**

**పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలంటూ హైడ్రా కమిషనర్ హితవు**

**చెరువుల చెంత ప్రభుత్వ భూములుంటే స్వాధీనానికి సూచనలు**

**హైదరాబాద్ :** మాధాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా తమ్మిడికుంటను పరిశీలించిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం సందర్శించారు. ఐటీ కేంద్రానికి చేరువుగా ఉన్న తమ్మిడికుంటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఇక్కడకు వస్తే ఒత్తిడి కూడా దూరమమయ్యేలా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించిన విషయాన్ని చెరువు అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న అధికారులకు కమిషనర్ చెప్పారు. చెరువు చుట్టూ పచ్చదనం నిండుగా కనిపించాలని సూచించారు. బయట కంటే చెరువు చెంత 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. చెరువు చుట్టూ పాత్ వేలు, కూర్చొని సేద దీరేందుకు వీలుగా సీటింగ్ వ్యవస్థ, పార్కులు, పచ్చిక బైళ్లు.. ఉండేలా చూడాలన్నారు. × ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోండి..చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల గురించి పూర్తి స్థాయిలో విచారించి..



వాటిని స్వాధీనం చేసుకుని చెరువు అభివృద్ధిలో భాగం చేయాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సున్నం చెరువు చెంత సర్వే నంబరు 30, 31కి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని.. ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా సెక్యూర్ చేయాలన్నారు. ఈ రెండు సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా.. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తమ్మిడికుంట చెరువుకు పై భాగంలో కింది భాగంలో ఉన్న ప్రభుత్వ భూములను తమదిగా క్లైమ్ చేస్తున్న వారి పత్రాలను పరిశీలించాలన్నీరు. తమ్మిడికుంట చెరువును ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతుంటే.. పై భాగంలో వేస్తున్న చెత్త, వ్యర్థాల వల్ల మళ్లీ నీరు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. × వరద కాలువ సమస్యను పరిష్కరిస్తాం..సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్ ఆర్ ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా ఇన్‌లెట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వరద నీరు చెరువులోకి చేరేలా.. మురుగు నీరు కిందకు పోయేలా డైవర్ట్ కాలువ నిర్మాణం కూడా పూర్తయ్యిందని.. త్వరలో అనుసంధానం చేయాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. అయితే ఈ అనుసంధానం జరగకపోవడంతో సున్నం చెరువు రోడ్డు నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారిందని.. ఇక్కడ పైపులైన్లు వేసి మురుగు సాఫీగా సాగేలా చూడాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. రెండు రోజుల్లో మున్సిపల్ అధికారులతో కలిసి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. సున్నం చెరువును ఆనుకుని వెళ్తున్న హైటెన్షన్ వైర్ల కింద ఆక్రమణలను తొలగించి.. రహదారి విస్తరణపై చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# ఎస్సీ వార్డులో తీరిన తాగునీటి కష్టాలు



ఎఫ్ ఎఫ్ సి నిధులతో బోర్వెల్ ఏర్పాటు

**నేరడిగొండ ఏప్రిల్ 04( ప్రజాజ్యోతి)** మండలంలోని కుమారి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి స్థానిక గ్రామ పంచాయతీ ప్రత్యేక చొరవ చూపింది. గత కొన్ని రోజులుగా గ్రామ పరిధిలోని ఎస్సీ వార్డులో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి మరియు వార్డు సభ్యులు తక్షణమే స్పందించారు.గ్రామ పంచాయతీకి చెందిన ( ఎఫ్ ఎఫ్ సి) నిధుల ద్వారా నూతనంగా బోర్ వేయించి, మోటారును బిగించారు. శనివారం ఈ బోర్వెల్ పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప



సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల కనీస అవసరమైన తాగునీటిని అందించడం తమ బాధ్యత అని, కాలనీ వాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.చాలా కాలంగా తాగునీటి కోసం పడుతున్న అవస్థలు తొలగిపోవడంతో ఎస్సీ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కార్యకర్తల వల్ల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం

**రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 100 సీట్లు మావే**

**తెలంగాణలో ఇక బిఆర్ఎస్, బిజెపి కతం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**ఘనస్వాగతం పలికిన జిల్లా నేతలు**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కరుడు గట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వల్లి ఈసారి అధికారంలోకి రావడం జరిగిందని రానున్న ఎన్నికల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించి 100 సీట్లు కచ్చి తంగా గెలిచి తీరుతామని టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కు మార్ గౌడ్ స్పష్టం చేశారు. డీసీసీ నూతన కార్యవర్గం, యాక్షన్ కమిటీ మీటింగ్ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మ హేష్ కుమార్ గౌడ్ కి , ఏఐ సి సి సెక్రెటరీ ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ సచిన్ సా వంత్‌లకి జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మావల బైపాస్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి శాలు వాతో సన్మానించి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిసి అధ్య క్షులు నరేష్ జాదవ్, జిల్లా ము ఖ్య నేతలతో కలిసి మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా జరిగిన యాక్షన్ కమిటీ మీటింగ్ లో మహాత్మ గాంధీ, బాబా సాహె బ్ అంబెడ్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భంగా మహేష్ కు మార్ గౌడ్ చేతులమీదుగా ఇటీవల నూ తనంగా నియమితులైన డిసి సి కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తల వల్లే తాము తెలంగాణలో అ ధికారంలోకి వచ్చామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లకు పైగా గెలుస్తామని అ న్నారు. బీఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ నేతలు, కార్య కర్తలు కేసులు పాలై లాఠీల దెబ్బలు తిన్నారని చెప్పారు. వ చ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ గెలిచి రాహుల్ ప్రధాన మంత్రి అవుతారని పే ర్కొన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు –రైతు భరోసాతో వ్యవసాయానికి మంచి రోజులు తెచ్చామని గుర్తుచేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీ సుకువచ్చిన సంక్షేమ పథకా లను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు.

## నేరడిగొండలో వైద్య శిబిరం

**అసంక్రమిత వ్యాధులపై అవగాహన**



**నేరడిగొండ, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**మండల కేంద్రమైన నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి ) పరిధిలో శనివారం భారీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత పరీక్షలు నిర్వహించారు.అసంక్రమిత వ్యాధుల ( ఎన్ సి డి ) స్క్రీనింగ్: గ్రామస్థులకు బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు సూచించారు. ఎండలు తీవ్రమవు తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని, తద్వారా తల్లీబిడ్డల క్షేమం సాధ్య మని అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి నిర్మూలన: (టి.బి) లక్షణాలు, చికిత్స మరియు ప్రభుత్వ ఉచిత వైద్య సదుపాయాల గురించి గ్రామస్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సద్దాం పాల్గొని రోగులను పరీక్షించారు. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి లు ప్రజలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో ఆశా కార్యకర్తలు జయమ్మ, గీత, రజిని మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).**స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో పర్యటించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని సూచించారు. అనంతరం ఆమె, కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) ను సందర్శించి, అక్కడ వసతి పొందుతున్న పిల్లలతో మాట్లాడారు. పిల్లలను సక్రమంగా చూసుకోవాలని, వారికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ మెంబర్ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి, బాలసదనము సూపరిండెంట్ వైష్ణవి , సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో మున్సిపల్ ఎన్నికల ఉత్కంఠ ఉద్రిక్తతలో వాయిదా

## ఎమ్మెల్యే దౌర్జన్యంతో అధికారులను బెదిరించి ప్రజాస్వామ్యాన్నిమంట కలిపారుంటున్న

## బి ఆర్ఎస్ బిజెపి నాయకులు జాన్సన్ నాయక్ హరీష్ రాథోడ్ ల ఆరోపణ

## కలెక్టర్ చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్





**ఖానాపూర్ ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి)** గతంలో వాయిదా పడ్డ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో శనివారం అత్యంత ఉత్కంఠ ఉద్రిక్తల మధ్య ఎన్నికలు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు అయితే గతంలో రెండుసార్లు వాయిదా సందర్భంలో బి ఆర్ ఎస్ బిజెపిలకు చెందిన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయలేదు శనివారం జరిగిన సమావేశంలో బిజెపి టీఆర్ఎస్ కౌన్సిలర్లు 8 మంది ని ఎన్నికల అధికారులు ఉట్నూర్ ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మట్ ఆర్డీవో రత్న కళ్యాణి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ప్రమాణ స్వీకారం అనంతరం 12:30 గంటలకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు ఎన్నికల అధికారులు స్పష్టమైన విధంగా సభ్యులకు తెలియ పరచని కారణంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపికను ప్రారంభించిన దశలో కాంగ్రెస్కు చెందిన అభ్యర్థి చిన్నం సత్యనారాయణ (రాజురా సత్యం ) నామినేషన్ వేస్తున్నట్లు మరొకరు బలపరుస్తున్నట్లు తెలిపాగానే అక్కడున్న సభ్యులు 7చేతులు లేపి మద్దతు తెలిపారని దీంతో అధికారులు ఆలా కాకుండా ముందు అభ్యర్థుల డిక్లేర్ అనంతరం ఓటు ఇవ్వాలని దీంట్లో అక్షర క్రమ ప్రకారంగా బిజెపి కౌన్సిలర్ అంకం మౌనిక మొదటి వ్యక్తిగా ఆమె నామినేషన్ వేయాలని కోరారు దీంతో అంకం మౌనిక చైర్మన్గా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించగానే బిఆర్ఎస్ కు చెందిన ముగ్గురు బిజెపికి చెందిన నలుగురు సభ్యులు చేతులు పైకెత్తి మద్దతు ప్రకటించారు దీంతో ఎన్నిక అయిపోయింది బీజేపీ అభ్యర్థి అని బయట సోషల్ మీడియాలో బిజెపి సంబరాలు జరుపుకున్నారు చెందిన మరో బి ఆర్ఎస్ కౌన్సిలర్ సోయాబ్ అహ్మద్ వైస్ చైర్మన్అని సోషల్ మీడియా లో బి ఆర్ ఎస్ శ్రేణులు సైతం సంబరాలు జరుపుకున్నారు అయితే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అధికారులు స్పష్టమైన నిబంధనలు తెలపక ఎన్నిక నిర్వహించారని తమకు ఓటేసిన వ్యక్తి ప్రత్యర్థి అభ్యర్థి కూడా చేతులెత్తి ఓటు వేశారని సీసీ పుటజీల్లో పరిశీలించి తమ సత్యం చైర్మన్గా ప్రకటించాలని పట్టుపట్టారు దీంతో వివాదం ముదిరింది తమకే మద్దతు ఉన్న అవకాశం ఇవ్వలేదని ఈ ఎన్నిక చెల్లదని వాయిదా వేయాలని అధికారులను మందలించామని అయితే అధికారులు తనని బెదిరించారని ఆరోపించి ఎన్నికలు వాయిదా వేయాలని తనతో పాటు ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఒక బి ఆర్ఎస్ కౌన్సిలర్ ఒక స్వతంత్ర కౌన్సిలర్లను తీసుకొని వెళ్లిపోయారు బి ఆర్ ఎస్ బిజెపి సంబరాలు జరుపుకున్న వ్యక్తులకు ఒకేసారి ఎన్నిక వాయిదా పడింది అని తెలియడంతో పెద్ద ఎత్తున మోహరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు పోలీసు జులం నశించాలంటూ అధికారుల తీరును దుయ్యపడుతూ వెంటనే బిజెపి అభ్యర్థిని చైర్మన్గా ప్రకటించాలని బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జి జాన్సన్ నాయక్ బిజెపి జిల్లా అధ్యక్షుడునితీష్ రాథోడ్లు సామూహికంగా కాసేపు తమ సభ్యులతో ధర్నాలు నిర్వహించి ఈ ఎన్నిక వాయిదా ప్రజాస్వామ్య విరుద్ధమని ఎమ్మెల్యే తీరు పట్ల తీవ్రంగా మండిపడ్డారు ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసాహించకుండా అధికారం ఉందని అహంతో సభ్యుల కోరం లేకుండా బెదిరించి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి వాయిదా వేసిన ఎన్నికను వెంటనే ప్రకటించాలని జిల్లా కలెక్టర్ తరలిరావాలని గంట సేపు బైఠాయించారు ఈ దశలో బిజెపి కౌన్సిలర్ సత్యవతి కళ్ళు తిరిగి పడిపోగా 108 లో వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు జాన్సన్ నాయక్ డిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు రాథోడ్లు ఎమ్మెల్యే చర్యపట్ల తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యుద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు నిర్మల్ జిల్లా రేపు ఆదివారం జరిగే ఎన్నికైన సజావుగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బిజెపి బి ఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ రితీష్ రాథోడ్ లు కోరుతున్నారు ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ సెగ ఉద్రిక్తత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏఎస్పి సాయికిరణ్ తో పాటు అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి స్థానిక సిఐ అజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసులు మోహరించి పూర్తిస్థాయిలో బందోబస్తు ఎన్నికల కోసం ఏర్పాటు చేశారు పూర్తిస్థాయి ఎన్నిక అత్యంత కట్టుదిట్టంగా కేవలం సభ్యులతో పాటు ఎమ్మెల్యేను ఎక్స్ ఆఫీస్ మెంబెర్ గా లోనికి పంపించారు ఎన్నిక జరగకపోగా వాయిదా పడడంతో ఒకేసారి బి ఆర్ఎస్ బిజెపి కార్యకర్తలు నాయకులు మున్సిపల్ ఆఫీసు ముట్టడించడంతో పోలీసులు నాన్న తంతాలు పడి వాళ్లను చదరగొట్టారు ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఎన్నికల కమిషనర్ ఎన్నికల అధికారులు చూసుకుంటారని కేవలం శాంతి పద్ధతుల పరిరక్షణ కోసమే తాము పని చేశామని ఎస్పీ సాయికిరణ్ ఉపేంద్ర రెడ్డిలు తెలిపారు తిరిగి ఎన్నిక ఎప్పుడు నిర్వహించేది జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల రాష్ట్ర కమిషన్ తెలియజేస్తుందని తెలిపారు

## అధికారుల తప్పిదంతోటే ఎన్నిక వాయిదా ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి )** ఎన్నికలు సరైన విధంగా నిర్వహించకుండా ఎన్నికల వాయిదా పడేలా అధికారులు చేశారని తాము అధికారులను బెదిరించలేదని అధికారులను నిలదీశామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా అన్నారు ఎన్నిక ప్రక్రియలో తమ అభ్యర్థికి మద్దతు లభించిన క్రమంలో వెంటనే డిక్లేర్ చేయకుండా అక్షర క్రమం అంటూ ఇతర ప్రతిపక్ష అభ్యర్థి నామినేషన్ ప్రక్రియను ప్రస్తావించగానే సభ్యులు గందరగోళంలో ఇరు వర్గాలకు ఒక సభ్యులు ఓటు వేశారని దీని నిలదీసినందుకే బెదిరించామని తమను ప్రతిపక్షాలు బదనం చేశారని ఆరోపించారు బిజెపి టీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై అధికారం చేజిక్కించుకునే క్రమంలో అనవసర అలజడి సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఆరోపించారు

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం ప్రత్యేక అధికారి



**సారంగాపూర్, ఏప్రిల్ 04,ప్రజా జ్యోతి** తాళ్ల రాజేశ్వర్ కుటుంబ సభ్యులను మండల ప్రత్యేక అధికారి బాలిక్ హైమద్ ,ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు , డిఎల్ పి ఓ, గ్రామ సర్పంచ్ ,కార్యదర్శి మరణించిన గ్రామపంచాయతీ కారోబార్ తాళ్ల రాజేశ్వర్ గారి కుటుంబాన్ని పరామర్శించి కారోబార్ భార్య కూతురు కుమారుడికి కి మనోధైర్యాన్ని చెప్పి సానుభూతి తెలిపి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన అధికారులు



**సారంగాపూర్, ఏప్రిల్ 04,ప్రజా జ్యోతి** ఆలూరు గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి మండల ప్రత్యేక అధికారి శ్రీ బాలిక్ హైమద్,డివిజనల్ పంచాయతీ అధికారి లింగయ్య, మండల ప్రజా పరిషత్ అధికారి లక్ష్మీకాంతరావు,హౌసింగ్ ఏ ఈ నాగార్జున, గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నయ్య,పంచాయతీ కార్యదర్శి పి.లింగయ్య, పరిపాలన అధికారి రహీమ్ పాషా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డ్ సభ్యులు హాజరై ఇందిరమ్మ లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖానాపూర్ ఇన్చార్జిగా ఉన్న మాజీ మంత్రి జోగు రామన్న ముందస్తు అరెస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గానికి ఇన్చార్జిగా వ్యవహరి స్తున్న బిఆర్ఎస్ పార్టీ అదిలా బాద్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి జోగ్రామన్న ను శనివా రం ముందస్తుగా అరెస్టు చేశా రు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదిలాబాద్ లోనే జోగు రామన్న ను అరెస్ట్ చేసి ని ర్బంధించారు. ఈ సందర్భం గా జోగు రామన్న మాట్లాడు తూ సీఎం రేవంత్ రెడ్డి హోం శాఖ ను తన ఆధీనంలో ఉం చుకొని ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులు చేయించి జై లుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా స్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బి ఆర్ ఎ స్ పార్టీ నాయకులను ముంద స్తు అరెస్టులు చేయడం అప్ర జాస్వామికమని మాజీ మం త్రి జోగు రామన్న మండి పడ్డా రు.ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బి ఆర్ఎస్ కు అనుకూలంగా మారడం తో ఇలాంటి కుట్ర పూరిత చర్యలకు దిగజారడం జరుగుతుంద న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభు త్వం ఉల్లంఘించడం జరుగు తుందని, ప్రజాస్వామ్యంగా జ రగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగు ణంగా మార్చుకునే కుతంత్రా లు జరుగుతు న్నాయని ఆరో పించారు. ప్రజా క్షేత్రంలో కాం గ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చె ప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉ న్నారన్నారు

## ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్ట ర్, ఎస్పీ





**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** ఈ నెల 6వ తేదీ, సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిబజార్ హత్నూర్ మండలం పిప్రి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మ హాజన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. సభాప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి కేటా యించిన స్థలాలు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ లను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండాక ట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారుల ను ఆదేశించారు. ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగ కుండా అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## జి.పి.ఎఫ్ సమస్యలపై వినతిపత్రం అందజేసిన పి ఆర్ టి.యు నాయకులు



**ఆదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి )**ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పి.ఆర్. టి. యు. టి ఎస్) జి.పి.ఎఫ్ లో ఉన్న సమస్యలను పి.ఆర్. టి.యు ఆదిలాబాద్ జిల్లా శాఖ పక్షాన సంఘ నాయకులు శనివారం జెడ్పి. జిపి.ఎఫ్ సూపరింటెంట్ సుధాకర్ ను కలిసి ప్రస్తుతం ఉపాధ్యాయులకు సంబంధించిన 2024-25 మరియు 2025-26 సంవత్సరాల సంబంధించిన జి పి ఎఫ్ స్లిప్స్ ఆన్లైన్ లో పొందుపరచాలని, జీపీఫ్ లోన్స్ ను మరియు పార్ట్ ఫైనల్స్ ను త్వరితగతిన మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరసింహ స్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చౌహ్లె రాజు, జిల్లా కార్యదర్శి రూపావత్ మదన్ లాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరండి



**సారంగాపూర్,ఏప్రిల్ 05,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మండలం లోని ఉన్నత పాఠశాలలు సందర్శించి విద్యార్థులతో మాట్లాడు తూ జూనియర్ కళాశాలలో చేరాలని,కళాశాలలో ఉండే వసతులు సౌకర్యాల గురించి, ఈ సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందూరు శంకర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాయిపేట్ మహంకాళి జాతర క్రీడోత్సవాల విజేతలు వీరే



**సిరికొండ, ఏప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం వాయిపేట్ గ్రామం లో మహంకాళి జాతర సందర్భంగా నిర్వహించి న క్రీడోత్సవాలు ముగిశాయి. నీ జాతర సందర్భంగా వాలీ బాల్ కబడ్డీ క్రీడలు నిర్వహిం చారు. వాలీబాల్, కబడ్డి పో టీలు నిర్వహించారు. వాలీ బాల్ మట్నదటి బహుమతి మత్తడిగూడ, రెండవ బహు మతి గోదుమల్లె, మడవ బ హుమతి బోరింగ్ గూడ, కబ డ్డీ మట్నదటి బహుమతి బుర్ద పల్లి, రెండవ బహుమతి చిమ న్ గుడి, మడవ బహుమతి బాజ్జీపేట్ విజేతలుగా గెలు పోందారు. వీరికి ఆలయ క మిటీ నిర్వాహకు లు కినక శంభు మహారాజ్ బహుమతు లను అందజేశారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం



**నెరడిగొండ, ఏప్రిల్ 04:(ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలం తేజాపూర్ గ్రామానికి భారీ వరాలు కురిపించినందుకు గాను, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పట్ల గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.గ్రామ రైతాంగం చిరకాల స్వప్నమైన లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల పథకం) కోసం ఏకంగా రూ. 46.64 కోట్లు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా, శనివారం నాడు తేజాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. భారీ నిధుల మంజూరు: రూ. 46.64 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు పరిపాలనాపర మైన అనుమతులు రావడంపై హర్షం.ఈ పథకం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, తమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని రైతులు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని, తమ గ్రామానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జై అనిల్ జాదవ్ అంటూ నినాదాలు చేశారు.

## సమస్య తెలుసుకున్న వెంటనే పరిష్కారం

-సర్పంచ్ వినేష్ ఆదర్శం



**నేరడిగొండ ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)** మండలంలోని బొరిగాం గ్రామ ప్రజల తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మండుతున్న ఎండల్లో చుక్క నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తుల సమస్యను గుర్తించిన సర్పంచ్ రాథోడ్ వినేష్ చొరవతో చేతి పంపుకు విద్యుత్ మోటార్ ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలోని ప్రధాన చేతిపంపు కొంతకాలంగా పనిచేయకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండల తీవ్రత కారణంగా వృద్ధులు, చిన్నారులు మరింత కష్టాలు ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ రాథోడ్ వినేష్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యను తెలుసుకున్నారు. నిధుల మంజూరు కోసం వేచి చూడకుండా వెంటనే చర్యలు చేపట్టి చేతిపంపుకు విద్యుత్ మోటార్ ఏర్పాటు చేయించారు. దీంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీరు సులభంగా అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.తమ నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామ మహిళలు, యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో వైస్

జిల్లా నాయకత్వంలో బిసి నాయకునికి సముచితమైన స్థానం.

గ్రామస్థాయి నుండి యువకులను నాయకులను బలపరిచేందుకే అధిష్టానం నిర్ణయం.

మారుమూల మండలానికి సముచితమైన స్థానం.

- ప్రెసిడెంట్ గా భగునురే మాధవ్ రావ్ పటేల్ నియామకం .

**సిరికొండ మండల ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి)** ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పంచవతి హోటల్ లో తెలంగాణ టిపిపిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన భగునూరే.మాధవరావు పటేల్ ను ఆదిలాబాద్ జిల్లా డిసిసి వైస్ -ప్రెసిడెంట్ గా తెలంగాణ టిపిపిసి అధ్యక్షులు శ్రీ.మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి పార్టీని నమ్ముకుని ఇప్పటివరకు కొనసాగుతున్న వారిని గుర్తించి అదిలాబాద్ జిల్లా ను గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా డాక్టర్ నరేష్ జాదవ్ ను నియమిస్తూ, డిసిసి వైస్- ప్రెసిడెంట్ గా భగునూరే.మాధవ్ పటేల్ ను నియమించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అందించాలని ఆయన అన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆదిలాబాద్ జిల్లాలో రెపరెపలాడుతుందని ఆయన అన్నారు. 40 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలకు మారకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకుని, పార్టీ కోసమే



సేవలు చేసిన మాధవ్ పటేల్ ను పార్టీ గుర్తించి తనకు సముచితమైన స్థానం అందించడం జరిగిందని ప్రజల మధ్యలో ఉన్న నాయకుడు, అధికారులతో కార్యకర్తలతో నాయకులతో మంచి అందరి కష్టసుఖాలలో తోడుండే నాయకుడుభగునూరే. మాధవరావు పటేల్ అని డిసిసి అధ్యక్షులు డాక్టర్.నరేష్ జాదవ్ గారు అన్నారు. ఈ సందర్భంలో తెలంగాణ టి పి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బూత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే.గజేందర్, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది. శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ మ్యాప్ జనాభా లెక్కలను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది



**నేరడిగొండ, ఏప్రిల్ 04: (ప్రజాజ్యోతి)** మండలంలోని కుమారి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రభుత్వ ఆదేశానుసారం మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) సలీం పర్యవేక్షణలో గ్రామంలోని వీధులు, వాడలు మరియు పరిసరాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా గ్రామానికి సంబంధించిన విలేజ్ మ్యాప్ (గ్రామ పటం) మరియు జనాభా లెక్కల వివరాలను సరిచూశారు. ఈ సందర్భంగా రెవెన్యూ (ఆర్.ఐ) నాగోరావు, సర్వేయర్ శంకర్ మరియు విలేజ్ అధికారి పెద్దలు కలిసి గ్రామ భౌగోళిక పరిస్థితులను, సరిహద్దులను తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ:**

"ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామంలో విలేజ్ యొక్క మ్యాప్ ని మరియు గ్రామంలో గల జనాభాని ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిని, వాడను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. సేకరించిన వివరాలను, విలేజ్ మ్యాప్ నివేదికను ఉన్నతాధికారులకు పంపియడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇందులో ఆర్.ఐ నాగోరావు, సర్వేయర్ శంకర్, విలేజ్ అధికారి పెద్దలు కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.

## కారోబార్ కుటుంబన్నీ పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్, ఏప్రిల్ 04,ప్రజా జ్యోతి** బీరవెల్లి గ్రామ కారోబార్ తాళ్ల రాజేశ్వర్ ( 46 ) గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులులతో మాట్లాడి వారికీ ఆర్థిక సహాయం అంద జేసీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో బీరవెల్లి గ్రామ సర్పంచ్ బ్యాగారి ఎల్లన్న,మాజీ సర్పంచ్ లు రవీందర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ సాక్ పెల్లి సురేందర్ ఉన్నారు.

## పోలీసు అదుపులో హత్య కేసు నిందితుడు

నిందితుడి పై చట్టపరమైన చర్యలు

**అమల్లో 30 పోలీస్ యాక్ట్, అనుమతులు లేకుండా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిషేధం**

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయవద్దు**

**బంగారి గూడ లో జరిగిన హ త్యకేసు**

**రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోనీ బంగారిగూడలో శుక్రవారం రాత్రి జరిగిన హత్య కేసులో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో ఆదిలాబాద్ పట్ట ణంలోని బంగారి గూడలో ఓకే ఏరియాకు చెందిన ఇ ద్దరి వ్యక్తుల మధ్యలో జరిగిన ఘర్షణలో, మద్యం మత్తులో అకారణంగా నిందితుడు షేక్ జమీర్ (35) ఏ జమ్మూ, బం గారిగూడకు చెందిన వ్యక్తి త న ఇంటి పక్కన గల బాధితు డు వెలిచాల రాజేష్ (25) తో గొడవకు దిగగా, ప్రతిఘటించి న రాజేష్ ఎందుకు తిడుతున్నావ్ అని అడగగా అతని గొంతు పట్టుకొని ఊపిరి ఆడకుండా చేసి, అతని తలను ఇ సుకలోకి నొక్కేయడంతో ఊపి రాడక బాధితుడు మరణిం చాడు. ఘటన స్థలాన్ని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్ గత రాత్రి పరిశీలించారు. బాధితుని త ల్లి ఫిర్యాదు మేరకు ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యా ప్తు ప్రారంభించడం జరిగింద ని, నిందితుడిని ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపే క్షించేదిలేదని, వారిపై చట్ట ప్ర కారం చర్యలు తప్పవని తెలి యజేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేయవద్దని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తేల ప్రవర్తించిన వారి పై చర్యలు తప్పవని హెచ్చ రించారు. అదేవిధంగా ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని అనుమతులు లేకుండా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు, చేయడం నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ, గొడైవల కుదారి తీసేలా రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి సమస్యల కైనా జిల్లా పోలీ సు యంత్రాంగాన్ని సంప్రదించ వచ్చని, పోలీసులు నిందితు లపై చట్ట ప్రకారం చర్యలు తీ సుకుంటారని తెలియజేశారు. సోషల్ మీడియా పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని రెచ్చగొట్టేలా ప్రవ ర్తించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష





**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదే శించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన సమీక్షా సమావేశం లో ఆయన పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జర గకుండా ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రారంభోత్స వాలు, శిలాఫల కాల ఆవిష్కరణ వద్ద ప్రోటో కాల్ పాటించాలని, కేటాయిం చిన విభాగం వద్దనే ప్రజా ప్రతి నిధులు, అధికారులు ఉండా లని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, ఇతర సర్టిఫికేషన్ అందజేత వంటి కార్యక్రమాలను నిర్ణీత సమయంలోగా, క్రమశిక్షణతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేదిక వద్ద తాగునీరు, సీటింగ్. పార్కింగ్, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలన్నారు. హెలి ప్యాడ్ వద్ద, విఐపి గ్యాలరీలో కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని, అనుమతి ఉన్న వారు మాత్రమే అక్కడ ఉండేలా చూడాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, వివిధ శాఖల ఈఈలు, తహశీ ల్దార్లు, ఇతర అధికారులు, సి.బ్బంది, తదితరులు పాల్గొ న్నారు

# గిరిజనుల జీవన స్థితిగతులను పరిశీలించిన డిప్యూటీ కలె క్టర్ల బృందం







**ఉట్నూర్,ఏప్రిల్ 4,( ప్రజా జ్యోతి)** గిరిజన గ్రామాలలో పర్యటించి గిరిజనుల జీవన స్థితిగతు లను డిప్యూటీ కలెక్టర్ల బృందం పరిశీలించారు. శనివారం పి.ఎం.ఆర్.సి.లో టి.పి.సి.సి. ప్రతినిధి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను బృంద సభ్యులు మర్యాదపూర్వ కంగా కలిసిన అనంతరం ఉట్నూర్ మండలంలోని మారుమూల ప్రాంతాలైన కామాయిపేట గ్రామంలో పర్యటించారు. కొలాం గిరిజ నులతో మాట్లాడి త్రాగు నీరు, విద్యుత్తు, వర్షాకాలంలో ఎదుర్కొనే రవాణా సౌకర్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి జన్ మన్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా గిరి జనులకు అందుతున్న లబ్ధి వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు, రోడ్లు సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ఆయా గ్రామాల ప్రజలు బృంద సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన విద్యార్థులను చక్కగా బాగా చ దివించాలని, గిరిజన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఆరోగ్యం, విద్య, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్ల సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి రోడ్డు సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని గ్రామ పెద్దలకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు, పాఠశాలలు పరిసరాల శుభ్రతను పరిశీలించారు. పి వి టి జి కొలం గిరిజను లలో ప్రాథమిక విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్య అవకాశాలను స ద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం గిరిజనుల ఆరధ్య దైవమైన కేస్లా పూర్ నాగోబా దేవతను దర్శించుకున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలకు రక్త హీనతను తగ్గించిన పోషక విలువ గల మోవలడ్డు ఆదివాసి ఆహారం పరిశ్రమను సం దర్శించి, మోవలడ్డు రుచి చేసి చాలా బాగుందని నిర్వాహ కులను అభినందించి, కొను గోలు చేశారు.

## గౌతమ బుద్ధుని జయంతి రో జున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

తహసిల్దార్ కు వినతి పత్రం



**ఇచ్చోడ , ఏప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** గౌతమ బుద్ధుని జయంతి (వై శాఖ పౌర్ణమి) రోజున ప్రభు త్వం సాధారణ సెలవు దినం గా ప్రకటించాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఇ చ్చోడ లో భారతీయ బౌద్ధ మ హాసభ, డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ మెమోరియల్ అసోసి యేషన్ పిలుపు మేరకు మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం గౌత మ్ బుద్ధుని జయంతి (వైశాఖ పూర్ణిమ రోజు) సందర్భంగా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని, ప్రభుత్వమే గౌతమ బుద్ధుని జయంతి ఉత్సవాలు నిర్వహించాలని డి మాండ్ చేస్తూ శని వారం ఇచ్చోడ మండల డిప్యూటీ తోహసిల్దార్ రమేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు నర్వాడే రమేష్, ప్ర ధాన కార్యదర్శి సోను కామ్లే కృష్ణకుమార్ ఉపాధ్యక్షులు కిల్లారే అరుణ్ జిల్లా ఉపాధ్య క్షులు పవార్ జితేందర్ గణేష్ గాయకంలే మాజీ సర్పంచ్ బ త్తుల గంగారాం సోమన్న పారడే, దొండిప చంద్రకాంత్ న ర్వాడే గణేష్ సావంత్, అశోక్ గైక్వాడ్ దేవిదాస్ రన్వీర్ మల్ల య్య మునేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకపోతే సమ్మె

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరిక




**మంచిర్యాల, 4,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరే ణి సంస్థలో కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం, యాజమా న్యం స్పందించక పోతే అన్ని యూనియన్లను ఏకం చేసి సమ్మెకు దిగుతామని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ య్య హెచ్చరించారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, యాజమాన్యం వాటిని పట్టించుకోవడంలో విఫలమవుతోందని ఆయన విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం నిర్ణయించినప్పటికీ, వాస్తవంగా 58 మిలియన్ టన్నులకే పరిమితమయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన బకాయిలు సుమారు రూ.50 వేల కోట్లకు పైగా ఉన్నాయని, వాటి చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మెడికల్ బోర్డు అంశంపై మాట్లాడుతూ, ఇటీవల తీసుకున్న నిర్ణయాల వల్ల సుమారు 13 వేల మంది కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలను వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.డిపెండెంట్ ఉద్యోగాల విషయం లో కూడా కార్మికుల కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని, తగిన న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం అన్ని యూనియన్లు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కె. బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టె కిషన్ రావు, ఫిట్ సెక్రటరీ నరసింగరావు, నాయకులు సదానందం, జిపి రా వు, మోతి నారాయణ, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజదొంగ మొయిజ్ పై పిడి యాక్ట్ నమోదు

**దాదాపు 70 దొంగతనం కేసు ల్లో ప్రధాన నిందితుడు**

**15 సంవత్సరాలుగా దొంగత నం చేస్తున్న నిందితుడు**

**2019లో ఒకసారి పీడీ యాక్ట్ నమోదు చేసి సంవత్సరం పా టు జైల్లో ఉన్న నిందితుడు**

**ప్రవర్తన మార్చుకోకుండా మల్లి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగపై పిడి యాక్ట్ నమోదు**

**చర్లపల్లి జైలుకు తరలింపు ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతు న్న గజదొంగ మొయిజ్‌పై పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. నిందితుడు గత దా దాపు 15 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్పటివరకు సుమారు 70 దొంగతనం కేసు ల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, మొయిజ్ 2019 సం వత్సరంలో కూడా పిడి యాక్ట్ కింద కేసు నమోదు కాగా, ఒక సంవత్సరం పాటు జైలులో శిక్ష అనుభవించాడు. అయితే జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగ తనాలకు పాల్పడుతూ ప్రజ ల్లో భయాందోళనలు సృష్టిస్తు న్నాడు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పిడియాక్ట్ నమోదు చేయడం జరిగింది. పీడీ యాక్ట్ నమోదైన నిందితున్ని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది అని తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను



అరికట్టడమే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ, పునరావృతంగా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమా నాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# విశ్వాసానికి ప్రతీక ఈస్టర్ పండుగ

**(ఏప్రిల్ 5 సందర్భంగా ప్రత్యేక కథనం)**

**మంచిర్యాల, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** క్రైస్తవ మతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పవిత్ర పండుగ ఈస్టర్. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. యేసు క్రీస్తు సిలువపై మరణించిన మూడు రోజుల తరువాత తిరిగి పునరుత్థానం చెందిన రోజును ఈస్టర్‌గా ఆచరిస్తారు. అందుకే ఈ పండుగను జీవితం, ఆశ, ప్రేమ, క్షమ మరియు నూతన ఆరంభానికి ప్రతీకగా భావిస్తారు. ఈస్టర్ పండుగకు ముందు జరిగే ఆధ్యాత్మిక ప్రక్రియలు కూడా ఎంతో ముఖ్యమైనవి. ఈస్టర్‌కు ముందు వచ్చే 40 రోజుల కాలాన్ని "లెంట్" అని పిలుస్తారు. ఈ సమయంలో క్రైస్తవులు ఉపవాసం పాటిస్తూ, ప్రార్థనలు చేస్తూ, తమ పాపాలకు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తారు. ఇది ఆత్మపరిశీలనకు, ఆధ్యాత్మిక శుద్ధికి ప్రత్యేకమైన సమయంగా భావించబడుతుంది. లెంట్ అనంతరం "పామ్ సండే" (మట్టల పండుగ) జరుపుకుంటారు. ఈ రోజున యేసు క్రీస్తు యెరూషలేములో ప్రవేశించిన సందర్భాన్ని స్మరించుకుంటారు. ప్రజలు తాటి ఆకులతో ఆయనకు ఘన స్వాగతం పలికినట్లు చర్చిల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం "మాండీ థర్స్డే" సందర్భంగా యేసు తన శిష్యులతో చేసిన చివరి విందు (లాస్ట్ సప్పర్)ను స్మరించుకుంటారు. ఈ సందర్భంగా ఆయన ప్రేమ, సేవ అనే గొప్ప విలువలను బోధించినట్లు విశ్వసిస్తారు. తరువాత వచ్చే "గుడ్ ఫ్రైడే" అత్యంత విషాదకరమైన రోజు. ఈ రోజున యేసు క్రీస్తును సిలువపై వేయడం జరిగింది. మానవుల పాపాల విమోచన కోసం ఆయన తన ప్రాణాలను త్యాగం చేశారని క్రైస్తవులు నమ్ముతారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఉపన్యాసాలు నిర్వహిస్తూ ఆయన త్యాగాన్ని స్మరించుకుంటారు. గుడ్ ఫ్రైడే అనంతరం వచ్చే ఆదివారం రోజునే ఈస్టర్ పండుగ జరుపుకుంటారు. ఈ రోజున యేసు పునరుత్థానం చెందాడనే విశ్వాసంతో భక్తులు ఆనందంగా పండుగను జరుపుకుంటారు. తెల్లవారుజామునే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు, బైబిల్ వచనాల పఠనం నిర్వహిస్తారు. ఈస్టర్ సందర్భంగా "ఈస్టర్ గుడ్లు"కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గుడ్లు కొత్త జీవానికి ప్రతీకగా భావించబడతాయి. రంగురంగుల గుడ్లను అలంకరించడం, పిల్లలు వాటిని వెతికే ఆటలు ఆడడం వంటి సంప్రదాయాలు అనేక దేశాల్లో ప్రసిద్ధి చెందాయి. అలాగే "ఈస్టర్ బన్నీ" అనే సంకేతం కూడా ఆనందం, సమృద్ధికి ప్రతీకగా భావిస్తారు. ఈస్టర్ పండుగ మనకు గొప్ప జీవన విలువలను నేర్పుతుంది. కష్టాల సమయంలో నిరుత్సాహపడకుండా విశ్వాసంతో ముందుకు సాగాలని ఇది సూచిస్తుంది. యేసు చూపిన ప్రేమ, క్షమ, దయ, సేవవంటి విలువలను జీవితంలో ఆచరించాలని మనకు గుర్తుచేస్తుంది. భారతదేశంలో కూడా ఈస్టర్



పండుగను ఘనంగా జరుపుకుంటారు. గోవా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చర్చిల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి ప్రార్థనలు చేసి, ప్రత్యేక వంటకాలు తయారు చేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఈస్టర్ పండుగ కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదు; అది మనిషి జీవితానికి ఆశ, ధైర్యం, ప్రేమను అందించే గొప్ప సందేశం. జీవితంలో ఎంతటి కష్టాలు వచ్చినా వాటిని అధిగమించి కొత్త ప్రారంభాన్ని సాధించవచ్చని ఈ పండుగ మనకు ప్రేరణనిస్తుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఈస్టర్‌ను గౌరవంగా, ఆనందంగా జరుపుకుంటారు.

– ఆళవందార్ వేణు మాధవ్
హైదరాబాద.

## సత్యమేవ జయతే...

## ధర్మో రక్షిత రక్షిత

**సత్యమే గెలిచింది: టీబీజీకేఎస్ నాయకులు**

**మంచిర్యాల, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక శాసనసభ్యులు, మంత్రివర్యులు వివేక్ చేసిన కుట్రల మధ్య కూడా ప్రజాస్వామ్యం గెలిచిందని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ, చివరికి ప్రజల అభిమతమే పైచేయి సాధించిందని ఆయన అన్నారు. ప్రజాతీర్పును గౌరవించని పార్టీలకు, వ్యక్తులకు ఇది ఒక గుణపాఠమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఏరియా కార్యదర్శి గొర్ల సంతోష్, డివిజన్ నాయకులు జాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి ఝల్కారిబాయి వర్ధంతి వేడుకలు



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ నివాసంలో శనివారం వీరనారి ఝల్కారిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుందని అన్నారు. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిందన్నారు. ఝాన్సీలక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించిందని తెలిపారు.సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసుకోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీలక్ష్మీబాయినంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, ఆమెను చంపేసి ఉంటారని భావించారు. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు ఓ. రవీందర్, టీ. దయాకర్ లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక

**బిఆర్ఎస్ -సిపిఐ కూటమి ఏకగ్రీవం**
**కాంగ్రెస్ కౌన్సిలర్స్ ఎన్నికకు దూరం**


**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** దాదాపు నెలన్నర కాలంగా కొనసాగిన రాజకీయ అనిశ్చితి, ఉద్రిక్తతలకు ఎట్టకేలకు ముగింపు పలుకుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్పర్సన్ ,వైస్ చైర్పర్సన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తయ్యాయి. హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఎన్నికలు ఎలాంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా ముగియడం స్థానిక రాజకీయాల్లో కీలక పరిణామంగా నిలిచింది.మున్సిపల్ చైర్పర్సన్గా గోడిసెల సంధ్యారాణి, వైస్ చైర్పర్సన్గా మిట్టపల్లి సరిత ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా అదనపు కలెక్టర్ చంద్రయ్య వ్యవహరించి మొత్తం ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించారు. ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సిపిఐ కూటమి ఘన విజయం సాధించి 14 కౌన్సిలర్ స్థానాలను దక్కించుకుంది. స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ, ఫిబ్రవరి 16, 17 తేదీల్లో జరిగిన ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ ఎన్నికలు అనూహ్య రాజకీయ పరిణామాల కారణంగా వాయిదా పడటం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ వ్యవహారం చివరకు న్యాయస్థానానికి చేరగా, హైకోర్టు జోక్యం చేసుకొని ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో నెలన్నర తర్వాత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నిక కేంద్రం వద్ద పూర్తిగా నియంత్రిత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల అప్రమత్తత, పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో ఎన్నికలు ఎటువంటి ఉద్రిక్తతలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలకు కాంగ్రెస్కు చెందిన ఏడుగురు కౌన్సిలర్లు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ దూరంగా ఉండటం గమనార్హం. ప్రతిపక్షం పాల్గొనకపోవడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ఏకపక్షంగా మారి, ఎలాంటి పోటీ లేకుండా సులభంగా పూర్తయింది. దీంతో ఎలాంటి వివాదాలు, గొడవలు చోటుచేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా ముగిశాయి. ఎన్నికల ఫలితంతో క్యాతనపల్లి మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించనుంది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వేగం అందుకుంటాయని ప్రజలు ఆశిస్తున్నారు. మౌలిక వసతులు, పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంలో కొత్త పాలకవర్గం కీలక నిర్ణయాలు తీసుకుంటుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. మొత్తానికి నెలన్నర పాటు కొనసాగిన రాజకీయ ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా ముగియడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతంగా భావిస్తున్నారు. ఇకపై పాలన, అభివృద్ధి వైపు అడుగులు పడతాయా అన్నదే అందరి దృష్టి.



# సింగరేణిలో అధిక లాభాల వాటిపై ఆవిరి అవుతున్న ఆశలు...?

**తగ్గిన బొగ్గు ఉత్పత్తి కారణం**

**మంచిర్యాల, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్ ) లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పూర్తిగా సాధించకపోయినా, లక్ష్యానికి చేరువలో నిలుస్తూ వేల కోట్ల లాభాలను ఆర్జిస్తూ వస్తోంది. అయితే ఇటీవల అనగా 2025-26 లో బొగ్గు ఉత్పత్తి తగ్గుదల కారణంగా ఉద్యోగులకు అందే లాభాల వాటాపై అనిశ్చితి నెలకొంది. గత నాలుగు సంవత్సరాల గణాంకాలను పరిశీలిస్తే. 2021-22లో 65.02 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 1,227 కోట్ల లాభాలు రాగా ,2022-23లో 67.14 మిలియన్ టన్నులతో 2,222 కోట్ల లాభాలు, 2023-24లో 70.02 మిలియన్ టన్నులతో 2,412 కోట్ల లాభాలు సాధించగా, 2024-25లో 69.01 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 2,360 కోట్ల లాభాలు నమోదయ్యాయి. 2024-25 లోని లాభాల్లో 34 శాతం వాటాగా ఉద్యోగులకు పంపిణీ చేశారు. మొత్తం 2,360 కోట్లలో 819 కోట్లను కార్మికులకు చెల్లించగా, ఒక్కో ఉద్యోగికి సగటున 1,95,610 లభించింది. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 5 వేల 500 లను చెల్లించారు.అయితే 2025-26 ఆర్థిక సంవత్సరం లో బొగ్గు ఉత్పత్తి కేవలం 72 మిలియన్ టన్నుల లక్ష్యం కు గాను కేవలం 58 మిలియన్ టన్నులకు పడిపోవడంతో, ఈసారి లాభాల వాటా ఎంత మేరకు ఉంటుందో అన్నది సందేహంగా మారింది. ఉత్పత్తి తగ్గుదలతో ఉద్యోగుల్లో నిరాశ వ్యక్తమవుతోంది. ఇక వ్యాపార పరంగా కూడా ప్రభావం కనిపిస్తోంది. ప్రతి ఏడాది 45 వేల కోట్లకు పైగా టర్నోవర్ సాధించిన సింగరేణి సంస్థ, ఉత్పత్తి తగ్గడంతో అమ్మకాలు కూడా పడిపోయినట్లు తెలుస్తోంది. ఉత్పత్తి అయిన బొగ్గులో 80 నుంచి 85 శాతం వరకు ఎన్టీపీసీ, జెన్కోతో పాటు గుజరాత్, కర్ణాటక,




తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తోంది. ముఖ్యంగా తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకే అధికంగా ఈ సరఫరా జరుగుతోంది. అయితే సింగరేణికి రావాల్సిన బకాయిలు కూడా భారీగా ఉన్నాయని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. దాదాపు 51 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.లక్ష్యాలకు దూరంగా సింగరేణి ఉత్పత్తి.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాల ప్రకారం, సంస్థ మొత్తం లక్ష్యాలను పూర్తిగా సాధించలేకపోయింది. మొత్తం 2025-26 లో లక్ష్యం 7.20 కోట్ల టన్నులు కాగా సాధించినది 5.80 కోట్ల టన్నులు (81 శాతం) గత ఏడాది 69.01 కోట్ల టన్నులతో పోలిస్తే ఈసారి 1.10 కోట్ల టన్నుల తగ్గుదల (15.9 శాతం) నమోదైంది. ఉద్యోగుల్లో ఆందోళన.తగ్గిన బొగ్గు ఉత్పత్తి నేరుగా లాభాలపై ప్రభావం చూపుతుండటంతో, ఈసారి లాభాల వాటా తగ్గే అవకాశంపై సింగరేణి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక లాభాలపై ఉన్న ఆశలు క్రమంగా ఆవిరైపోతున్నాయని కార్మిక వర్గాలు పేర్కొంటున్నాయి.

## బుద్ధ పూర్ణిమకు సెలవు, బౌద్ధ ఆచార్యులకు గౌరవ వేతనం కోరుతూ వినతి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ హరితకు వినతి పత్రం సమర్పించారు. తథాగత భగవాన్ బుద్ధ జయంతి (వైశాఖ పౌర్ణమి) రోజున ప్రభుత్వ సెలవు ప్రకటించాలని, బౌద్ధ ఆచార్యులకు ఇతర మతాల పూజారుల మాదిరిగా గౌరవ వేతనం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల స్థాయిలోనూ తహశీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కార్, ఉపాధ్యక్షుడు వినేష్ ఉప్రే, కోశాధికారి దుర్గం తిరుపతి, ముఖ్య సలహాదారు దుర్గం శ్యామ్‌రావు, దుర్గం బాబురావు, సమాజ్ క్రాంతి అఘాడి నాయకులు గెడం హిరిషన్, ఆర్‌పీఐ(బి ఎ) జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌రావు దుర్గే, భీమ్ సేన జిల్లా అధ్యక్షుడు రాజు చూనార్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పరోక్ష ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ గా మిట్టపెల్లి సరిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:** గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఏ.సి.పి. వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సహజ మరణానికి కూడా 10 లక్షల ఉచిత బీమా పథకం అమలు

**యాజమాన్యం చొరవతో యూనియన్ బ్యాంక్ నిర్ణయం**

**ఈ నెల 1వ తేదీ నుంచి అమలు**

**మంచిర్యాల,4, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఇప్పటివరకు సింగరేణిలో కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్న యూనియన్ బ్యాంక్, సింగరేణి యాజమాన్యం చేసిన సూచనల మేరకు సహజ మరణం చెందిన కార్మికులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. యూనియన్ బ్యాంకులో కార్పొరేట్ శాలరీ అకౌంట్ కలిగి ఉన్న కార్మికులు లేదా అధికారులు ఎవరైనా మృతి చెందినట్లయితే వారికి 10 లక్షల బీమా సౌకర్యాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు యాజమాన్యం సింగరేణి సంస్థకు తెలియజేసింది. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా యూనియన్ బ్యాంక్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు బ్యాంకు యాజమాన్యం వివరించింది. 2024లో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సింగరేణి కార్మికులకు ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంక్ అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా సహజ మరణానికి కూడా 10 లక్షల బీమాను వర్తింపజేస్తూ నిర్ణయించినట్లు యూనియన్ బ్యాంక్ అధికారులు తెలిపారు. ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలలో 10 లక్షల బీమా పాలసీ తీసుకోవాలంటే కనీసం 5 వేలకుపైగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా యూనియన్ బ్యాంక్ సహజ మరణానికి 10 లక్షల బీమా పథకాన్ని అమలు చేసింది. దీనిపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. కాగా సింగరేణి సంస్థలో కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేస్తున్న ఇతర బ్యాంకులు కూడా ఇదే విధంగా సహజ మరణానికి బీమా సౌకర్యాన్ని వర్తింపజేసేలా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకుంటోంది.

## ఇందారంలో లక్ష్మీ గణపతి రైస్ మిల్ ప్రారంభం




**జైపూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి రైస్ మిల్ ను రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రిబ్బన్ కట్ చేసి మిల్‌ను ప్రారంభించి, యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడటం అభివృద్ధికి సూచిక అని పేర్కొన్నారు. ఇలాంటి రైస్ మిల్లులు స్థాపించడంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సమీపంలోనే ప్రాసెస్ చేయించుకునే సౌకర్యం ఉండటంతో రవాణా ఖర్చులు తగ్గి, వారికి మెరుగైన లాభాలు దక్కుతాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు నెలల సన్నబియ్యం ఒకేసారి పంపిణీ... ప్రజలకు వినియోగించుకోవాలని సూచన



**మంచిర్యాల, 4,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** 38వ డివిజన్‌లోని రేషన్ షాపు వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు నెలల సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెలలోనే మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ పూదరి విజయరాణి తిరుపతి, 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూదరి విజయరాణి తిరుపతి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఈ పట్టినట్లు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఒకే నెలలో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమకు కేటాయించిన బియ్యాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వము అందిస్తున్న బియ్యాన్ని ఎవరూ అమ్మకూడదని ప్రజలను కోరారు. రేషన్ షాపు వద్ద ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంటు ఏర్పాటు చేయడంతో పాటు చల్లని మినరల్ వాటర్ కూడా అందుబాటులో ఉంచారు. ఈ ఏర్పాట్లకు స్థానిక నాయకుల సహకారం లభించింది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం




**మంచిర్యాల, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, అలాగే తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ గారికి అరుదైన గౌరవం లభించింది. కార్మికుల హక్కుల పరిరక్షణలో మరియు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ (హానరరీ డాక్టరేట్) అవార్డు ప్రదానం చేశారు.జీహెచ్ఆర్టీ ఇండియా సంస్థ, వెబ్బిక్ యూనివర్సిటీ మరియు ఏఐయూ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ డాక్టరేట్ ప్రదానం కార్యక్రమం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఆఫ్ఘనిస్తాన్, ఎథియోపియా, ఘానా దేశాల కాన్సులేట్ జనరల్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన యూనియన్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై, జనక్ ప్రసాద్ గారికి డాక్టరేట్ పట్టాను అందజేశారు.కార్మికుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## కలెక్టర్ హరిత సూచన: 'మన ఇసుక వాహనం' పోర్టల్ ద్వారా మాత్రమే ఇసుక అందించాలి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఈ నెల 1 నుండి జిల్లాలో ఇసుక సరఫరాను పూర్తిగా "మన ఇసుక వాహనం" పోర్టల్ ద్వారా ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే అందించాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణలో ఆమె అధికారులు, స్థానిక నాయకులు, సిబ్బందికి ఆ ఆదేశాలను వివరించారు.కలెక్టర్ హరిత మాట్లాడుతూ, "ఇసుక సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, నియంత్రితంగా ఉండేలా మార్చడం మా ప్రథమ లక్ష్యం. అందువల్ల, ఇకపై ఇసుక పొంద డానికి ప్రతి వినియోగదారు ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే ఇసుక కౌంటర్ లేదా సరఫరాదారుల నుండి ఇసుక పొందగలుగు తారు" అని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణా, అనధికార సరఫరా వంటి సమస్యలను నివారించడానికి అధికారులు సమన్వ యంతో పని చేయాలని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామస్థాయిలో బాధ్యతలు స్పష్టంగా నిర్వర్తించి, ప్రతి బాధ్యుడి చర్యలపై కసరత్తు పర్యవేక్షణ ఉండాలని ఆమె ఆదేశించారు.అధికారుల ప్రకారం, ఈ కొత్త విధానం ద్వారా ఇసుక సరఫరా మరింత సమర్థవం తంగా, పారదర్శకంగా జరుగుతుంది. ప్రజలకు సమస్యలు లేకుం డా సరైన సమయంలో ఇసుక అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడమని తెలిపారు.ఈ విధానం వల్ల గ్రామ, పట్టణాల్లో ఇసుక సరఫరా నియంత్రణలోకి రావడంతో, అక్రమంగా ఇసుక రవాణా అవస్థలు తగ్గుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

## ప్రభుత్వానికి బౌద్ధ సంఘాల విజ్ఞప్తి: బుద్ధ పూర్ణిమకు సెలవు ప్రకటించాలి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** తథాగత బుద్ధ భగవాన్ జయంతి సందర్భంగా జరుపుకునే వైశాఖ బుద్ధ పూర్ణిమ రోజును ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం మండల తహశీల్దార్ కార్యాల యంలో సంఘాల ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా బౌద్ధ పూజారులకు గౌరవ వేతనం కల్పించాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, లహుజి, రాజేశ్వర్ ఉప్రే, బంబార గ్రామ అధ్యక్షులు జాడే కచ్చరు, నాయకులు ఉప్రే ప్రకాష్, చునార్కార్ విఠల్, బలవంత్ ఉప్రే తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల కోసం తక్షణ స్పందన: మోటార్ మరమ్మతులతో నీటి సరఫరా



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్ వాడి ప్రాంతంలో వాటర్ మోటర్ చెడిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను శనివారం స్థానికులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. అహ్మద్‌కు ఫోన్ ద్వారా తెలియజేశారట. వైస్ చైర్మన్ వెంటనే స్పందించి, మున్సిపల్ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించారు. మోటార్‌కు తక్షణమే మరమ్మతులు చేయించగా, నీటి సరఫరా పునరుద్ధరించబడింది.సమస్యను తక్షణమే పరిష్క రించినందుకు కాలనీ ప్రజలు వైస్ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘన ఏర్పాట్లు

**ఎస్టీపీపీ ప్రాణహిత గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం**



జైపూర్ మండలంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) లోని ప్రాణహిత గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏప్రిల్ 14న జరగనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల ఏర్పాట్లపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్టీపీపీ ఈడి సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కోసం అవసర మైన ఏర్పాట్లపై విధి విధానాలను రూపొందించి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు.ఈ ఏర్పాట్లకు ఎస్సీ,ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు సభ్యులు పూర్తి మద్దతు తెలిపారు.సమావేశంలో ఎస్టీపీపీ జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్) అండ్ (ఓ.ఎం)ఎం. మదన్ మోహన్,ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల లైజన్ అధికారులు, ప్రెసిడెంట్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధరల విషయంలో ఎమ్మెల్యే సమక్షంలో నిర్ణయం తీసుకుందాం



**మంచిర్యాల, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**మంచిర్యాల హమాలీ సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చిట్టవేణి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రామ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హమాలీ సంఘం గౌరవ అధ్యక్షులు, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హమాలీ కార్మికుల ధరల సమస్యపై ఎమ్మెల్యే సమక్షంలో వ్యాపారస్తులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాల ని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా, ఈ నెల 6 న పిప్రిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మంచి ర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో హమాలీ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## మరమ్మతులతో మళ్లీ పనిచేస్తున్న బోర్‌వెల్

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా లోని వాంకిడి మండలం, కనర్గాం పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్స రాలుగా పనికిరాని స్థితిలో ఉన్న బోర్‌వెల్‌ను తాజాగా మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ పనులను సర్పంచ్ కొట్నాక్ భీమ్‌రావు ఆధ్వర్యంలో చేపట్టారు. బోర్‌వెల్ చెడిపోవడంతో గ్రామస్తులు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ తక్షణమే చర్యలు తీసుకుని మరమ్మతులు చేయిం చారు. ప్రస్తుతం బోర్‌వెల్ సక్రమంగా పనిచేయడం ప్రారంభించడం



తో గ్రామంలో ఆనందం నెలకొంది. గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవలను అభినందించారు

# జిల్లాలో 15కు చేరనున్న అసెంబ్లీ స్థానాలు



'దస్తీ' రాజకీయాలకు శ్రీకారం..!




**మంచిర్యాల,4, ఏప్రిల్( ప్రజా జ్యోతి):**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ సమీకరణాలు రానున్న రోజుల్లో భారీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్న నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న 10 అసెంబ్లీ స్థానాలు 15కు పెరిగే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలో జనాభా, భౌగోళిక విస్తీర్ణం, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా పెద్ద నియోజకవర్గాలను విభజించి కొత్త సీట్లు సృష్టించే దిశగా చర్యలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ పార్టీలలో ఇప్పటికే కదలికలు ప్రారంభమ య్యాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు భవిష్యత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే తమ రాజకీయ స్థావరాలను బలోపేతం చేసుకునే పనిలో నిమగ్నమ య్యారు. ముఖ్యంగా 2029 అసెంబ్లీ ఎన్నికలను టార్గెట్‌గా పెట్టుకుని, కొత్తగా ఏర్పడే అవకాశమున్న నియోజక వర్గాల్లో టికెట్ కోసం ఆశావహులు 'దస్తీ' (కర్చీఫ్/కండువా) పరుచుకుంటూ ముందస్తు రిజర్వేషన్‌కు ప్రయత్నాలు ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా స్థాయిల వరకు తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు నేతలు విస్తృతంగా పర్యటనలు, సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మాత్రం మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ ఆధిపత్యం ఉండగా, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో బీజేపీ కాంగ్రెస్ మధ్య పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రికోణ పోటీ కొనసాగుతోంది. భవిష్యత్తులో మాత్రం హోటల్లు ఏ పార్టీ వైపు మొగ్గుతారో భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఈ పరిస్థితుల్లో కొత్తగా సీట్లు పెరగడం రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. పునర్విభజన ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గడంతో పాటు ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువ అవుతాయని అధికారులు భావిస్తున్న ప్పటికీ, రాజకీయంగా మాత్రం పోటీ మరింత తీవ్రం కానుందని విశ్లేషకు లు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద, నియోజకవర్గాల పెరుగుదలతో రాజకీయ నేతల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరి తంగా మారనుండగా, 'దస్తీ రాజకీయాలు' ఇప్పటినుంచే హీట్ పెంచుతున్నాయి.

## నేడు వాంకిడిలో ఉచిత కంటి పరీక్ష, శస్త్రచికిత్స శిబిరం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 4 --** ప్రజా జ్యోతివాంకిడి మండలంలో నేటి నుంచి ఉచిత కంటి పరీక్ష మరియు శస్త్రచికిత్స శిబిరం ఏర్పాటు చేయబడి ఉంది. ఈ శిబిరం ఏప్రిల్ 5, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బి.సి కమ్యూనిటీ హాల్, హనుమాన్ మందిరం సమీపంలో నిర్వహించబడనుంది. వివేకానంద సేవ సమితి మరియు డా. ప్రభాస్ ఫౌండేషన్ సహకారంతో, డా. బి.వి. రఘునందన్ ఆధ్వర్యంలో బి.వి.ఆర్. హాస్పిటల్ ఈ శిబిరాన్ని నిర్వహిస్తోంది. పేర్లు నమోదు చేసుకున్న రోగులకు ఉచిత ఆపరేషన్లు, మొదటి సారి మందులు, మరియు 40 రోజుల తర్వాత కంటి అద్దాలు అందజేయబడతాయి. మండ లంలోని గ్రామ సర్పంచులు తమ గ్రామాల వృద్ధులు, అవసరమైన ప్రజలను తీసుకువచ్చి ఈ అవకాశాన్ని వినియోగించాలనునట్లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని డా. అజయ్ కుమార్ సమన్వయం చేస్తున్నారు.

## ఈనెల 27/ 28 తేదీన సిర్పూర్(టి)లో హజ్రత్ సయ్యద్ తాలిబ్ అలీషా బాబా 81వ ఉర్సు ఉత్సవాలు

**ఈనెల 5వ తేదీన దర్గాలో నిర్వహించే షాపులకు వేలంపాట**

**ఆసక్తి కలవారు పాల్గొనాలి దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు షేక్ సమీర్**



**ఏప్రిల్ 4, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్ తాలిబ్ అలీషా బాబా 81వ ఉర్సు ఉత్స వాలను ఈ నెల 27/28 తేదీ రోజున నిర్వహిస్తు న్నట్లు దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు షేక్ సమీర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రేపు 5వ తేదీ రోజున దర్గా లో ఏర్పాటు చేసే షాపులకు వేలం పాట నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు.వేలం పాటలో పాల్గొని షాపులను దక్కించుకోవాలనే ఆసక్తి ఉత్సాహం ఉన్నవేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## ప్రజల నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్



**కెరమెరి ఏప్రిల్ 4:ప్రజా జ్యోతి** ప్రజాపాలన "99 రోజులు కార్యచరణ ప్రణాళిక భాగంగా కెరమెరి మండలం అగర్వాడ గ్రామపంచాయతీ పరిధిలో నింగూడ గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్యకు సర్పంచ్ తక్షణమే స్పందించి గ్రామ ప్రజలకు ఉపశమనం కల్పించారు గ్రామంలో చేతిపంపు పాడైపోవడంలో మహిళలు వృద్ధులు చిన్నారులు దూరప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది,ముఖ్యంగా వేసవికాలం ప్రారంభమై నేపథ్యంలో గ్రామంలో నీటి కొరత ఏర్పడింది దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకొని వెళ్లారు ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి అనంతరం సంబంధించిన సిబ్బందిని పిలిపించి పాడైన చేతి పంపును మరమ్మత్తులు చేయించారు తక్కువ సమయంలో చేతిపంపు మరమ్మత్తు పూర్తి చేయడంలో సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చుకున్నారు గ్రామ ప్రజలకు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ప్రజల వెంటే అందుబాటులో ఉంటామని తెలిపారు నీటి కష్టాలు తీర్చడంతో సర్పంచ్ కు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దత్తు తిరుపతి పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాల కీలకత



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ చిన్ను ఆకస్మికంగా అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలో అందుతున్న సేవలు, పిల్లలకు ఇచ్చే పోషకాహారం, పరిశుభ్రత, హాజరు నమోదు వంటి అంశాలను సమీక్షించారు.సర్పంచ్ చిన్ను అంగన్వాడీ టీచర్ రాజ్కుమారి పనితీరును అభినందిస్తూ, పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంచీణ కార్యక్రమం కూడా నిర్వహించబడింది. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, టీకాలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.సర్పంచ్ చిన్ను, "అంగన్వాడీ కేంద్రాలు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజల వరకు చేరేలా సిబ్బంది కృషి చేయాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్వాడీ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేరమేరి: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 4 -- ప్రజా జ్యోతి:**ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి 124 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే చెప్పారు, "గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయి. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 'తులం బంగారం' వాగ్దానం ఇప్పటివరకు అమలు కాలేదని, ఈ వాగ్దానాన్ని ఎప్పుడు అమలు చేస్తారో నిర్ధారణ కావాలని అడిగాను."కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు కూడా పాల్గొన్నారు.

# అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిత

**ఏప్రిల్ 4, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోనికాగజ్ నగర్ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న కోనేరు కోనప్ప అన్నదాన సత్రం గ వద్ద అంబలి పంపిణీ కార్యక్రమాన్ని సిర్పూర్(టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిత పాల్గొని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ రావు తో కలిసి స్వయంగా ప్రజలకు అంబలి పంపిణీ చేశారు.డాక్టర్ అనిత మాట్లాడుతూ... కోనేరు కోనప్ప సేవలను కొనియా డుతూ వేసవిలో ప్రజలకు చల్లని ఉపశమానం అందించే అంబలి పంపిణీ కార్యక్రమం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కూలీలు ప్రయాణి కులు అంబలిని స్వీకరించి తమ ఆనందా న్ని వ్యక్తంచేశారని తెలిపారు ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ. దూర ప్రాంతాల నుంచి వచ్చే గ్రామీణ ప్రజలు, ప్రయాణికులు, కూలీ పనులకు వెళ్లే వారికి ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని తెలిపారు..గత 20 సంవత్సరాలుగా నిరంతరంగాకొనసాగుతున్న ఈ అంబలి సేవా కార్యక్రమం ఈ ఏడాది కూడా 2 నెలల నుండి



కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 6000 లీటర్ల అంబలి పంపిణీ చేయను న్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమం లో మాజీ జెడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీ, యువ నాయకులు కోనేరు ఫణి, సీనియర్ నాయకు లు కొంగసత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్‌పి ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ విజయయాత్ర ఘనంగా నిర్వహణ

**మంచిర్యాల, 4 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి శ్రీ వీర హనుమాన్ విజయయాత్రను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు.“జై శ్రీరామ్”, “జై హనుమాన్” నినాదాలతో మారుమోగిన పట్టణ వీధులు భక్తి పారవశ్యంతో కళకళలాడాయి. శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు చేతుల్లో కేశరి పతాకాలు ఎగురవేస్తూ, భక్తి గీతాలు ఆలపిస్తూ, డోలు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు శ్రీ హనుమంతుని మహిమలను స్మరించుకుంటూ యాత్రలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా భక్తులు “భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక అయిన శ్రీ వీర హనుమాన్ ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలి” అని ప్రార్థించారు. ఈ విజయయాత్రలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, “హనుమంతుడు భక్తి, ధైర్యం, సేవకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో మంచి విలువలు పెంపొందుతాయి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో సనాతన సంస్కృతి పట్ల అవగాహన పెంచుతాయి” అని అన్నారు.



ఆమె జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. యాత్ర మొత్తం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ భక్తుల హర్షధ్వానాలతో ముందుకు సాగింది. మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు తీర్థప్రసాదాలు, పానీయాలు అందించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు భక్తులు హనుమాన్ వేషధారణలో పాల్గొని యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ , డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్ , కార్పొరేటర్లు, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, హనుమాన్ భక్తులు, పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు. భక్తి, ఐక్యత, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించిన ఈ విజయయాత్ర మంచిర్యాల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి విశేష ఆకర్షణగా నిలిచింది.

## ప్రజాలు తమ సమస్య లను ఫిర్యాదు చేసిన వెంటనే స్పందిస్తా

**బజార్ వాడిలో నీటి సమస్యను పరిష్కరిం చిన వైస్ చైర్మన్ అహ్మద్**

**ఏప్రిల్ 4, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణం లోని బజార్ వాడి ప్రాంతం లో వాటర్ మోటర్ చెడిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని శనివారం స్థానికులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. అహ్మద్‌కు ఫోన్ ద్వారా వివరించగా ఆయన తక్షణమే స్పందించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపి, యుద్ధప్రతిపాదికన మోటార్‌కు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ప్రజలు తమ సమస్యను ఫిర్యాదు చేస్తే



వెంటనే స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు తమ నీటి కష్టాలను తీర్చినందుకు కాలనీ ప్రజలు ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్, స్థానికులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో సీఎం, డిప్యూటీ సీఎం సభ; అజ్మీరా శ్యామ్ నాయక్ కాంగ్రెస్ నాయకులను పిలుపు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** ఈనెల 6వ తేదీన ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ శనివారం పిలుపునిచ్చారు.అయన ప్రకారం, ఈ సభ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేయబడింది. ఈ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరుకానున్నారు.అజ్మీరా శ్యామ్ నాయక్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలా ల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అభ్యర్థించారు. ప్రజా సంక్షేమం కోసం సాగుతున్న పాలనలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి



**కెరమెరి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నేడు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి 124 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇస్తానన్న ‘తులం బంగారం’ ఊసే ఎత్తడం లేదని, ఆ వాగ్దానాన్ని ఎప్పుడు అమలు చేస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి)అంగడి బజారులో నిర్మించిన శౌచాలయాలు

**ప్రారంభించిన సర్పంచ్ ఓడేటి నాగమణి**



**ఏప్రిల్ 4, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రం లోని వార సంతలో ప్రజల కోసం నిర్మించిన శౌచాలయాలు శనివారం సర్పంచ్ నాగమణి చొరవతో ప్రారంభించినట్లు వారు తెలిపారు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలోప్రారంభించారు, త్వరలో మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.